# ఆగష్టు, 2016 - ఆయిల్ పామ్ సాగు పై సూచనలు

---

- మొదటి సంవత్సరం ఆయిల్ పాం మొక్కలకు సంవత్సరానికి ఎకరాకు 49 కేజీల యూరియా, 71 కేజీల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ 38 కేజీల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ను 4 దఫాలుగా మరియు 7 కేజీల మెగ్నీషియం సల్ఫేట్ ను 2 దఫాలుగా అందించాలి.

- రెండవ సంవత్సరం ఆయిల్ పాం మొక్కలకు సంవత్సరానికి ఎకరాకు 99 కేజీల యూరియా, 142 కేజీల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్, 76 కేజీల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ను 4 దఫాలుగా మరియు 14 కేజీల మెగ్నీషియం సల్ఫేట్ ను 2 దఫాలుగా అందించాలి.

- మూడు సంవత్సరాలు ఆ పై వయసున్న ఆయిల్ పాం మొక్కలకు సంవత్సరానికి ఎకరాకు 148 కేజీల యూరియా, 213 కేజీల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్, 114 కేజీల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ను 4 దఫాలుగా మరియు 28 కేజీల మెగ్నీషియం సల్ఫేట్ ను 2 దఫాలుగా అందించాలి.

- ఆయిల్ పాం మొక్కలకు ఎరువులను ప్రతి 3 నెలలకు ఒకసారి, సంవత్సరానికి 4 సార్లు వేయవలెను. ఈ సమయంలో మొక్కలకి తప్పనిసరిగా నీటిని అందించాలి.

- ఆయిల్ పాం మొక్కలకు ఎరువును వేసేటప్పుడు కలుపుని తొలగించి శుభ్రం చేసిన పాదులలో మొక్క మొదలు నుండి సుమారు 50 సెంటిమీటర్ల దూరంలో ఎరువును చల్లి మట్టితోకలపాలి, వెంటనే మొక్కలకు తప్పనిసరిగా నీటిని అందించాలి.

- క్రొత్తగా నాటిన ఆయిల్ పాం మొక్కలకు మొదటి దఫా ఎరువులు మొక్క నాటిన 3 నెలల తరువాత వెయ్యాలి. రెండవ దఫా ఎరువులతో పాటు 50 నుండి 100 కిలోల పేడ ఎరువు లేదా 100 కిలోల పచ్చిరొట్ట ఎరువు మరియు 5 కిలోల వేప పిండి వెయ్యాలి.